# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంచిక :02 సంపుటి :181 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 శనివారం సెప్టెంబర్ 20 2025


## నేను ఏ పార్టీలో ఉన్నానో

# స్పీకరే తేలుస్తారు

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఏ పార్టీలో ఉన్నానో అసెంబ్లీ స్పీకర్ చెప్పాలని వ్యాఖ్యానించారు. హన్మకొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఒక విలేకరి "మీరు ఏ పార్టీలో ఉన్నారు?" అని ప్రశ్నించగా ఆయన పైవిధంగా స్పందించారు.కడియం మాట్లాడుతూ, "ఇందులో దాచుకోవడానికి ఏమీ లేదు. మేం పార్టీ ఫిరాయించామని సుప్రీంకోర్టుకు వెళితే అక్కడ తీర్పు వచ్చింది. ప్రస్తుతం ఆ తీర్పు స్పీకర్ పరిధిలో ఉంది. వారే దీనిపై నిర్ణయం తీసుకోవాలి. స్పీకర్ తమకు నోటీసు ఇచ్చారు. ఆ నోటీసులకు సమాధానం చెప్పిన తర్వాత స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు. ఆ తర్వాత స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటాం. ఈ అంశం స్పీకర్ పరిధిలో ఉంది కాబట్టి నేను మాట్లాడదలుచుకోలేదు. నేను పార్టీ గురించి మాట్లాడటం లేదు, ఫిరాయింపుల గురించి మాత్రమే మాట్లాడుతున్నాను. అయితే నేను ఏ పార్టీలో ఉన్నానో స్పీకర్ తేల్చాలి" అని అన్నారు.ఆయన ఇంకా మాట్లాడుతూ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళుతున్నామని చెప్పారు. తన నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంలోని చెరువుల పూడిక తీసి మరమ్మతులు చేసి సాగునీరు అందించినట్లు ఆయన వెల్లడించారు.రేవంత్ రెడ్డి సహకారం వల్లే అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ ప్రజలతోనే ఉంటానని, ప్రజల కోసం పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ 36 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారని, అలా చేర్చుకున్న వారిలో ఇద్దరికి మంత్రి పదవులు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు బీఆర్ఎస్‌లో చేరిన వారు ఎవరూ రాజీనామా చేయలేదని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతలకు ఇప్పుడు విలువలు గుర్తుకు వచ్చాయా? అని ఆయన ప్రశ్నించారు.



## అక్రమ మైనింగ్‌పై

# సుప్రీం కీలకతీర్పు

### మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

అమరావతి, ఆగస్టు19(ఆర్ఎన్ఎ): ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.



## స్థానిక సంస్థల ఎన్నికలపై

# నిర్ణయం తీసుకోలేదు

- -కవిత వ్యవహారమంతా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని వ్యాఖ్య
- -కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్ రెడ్డి పదేపదే చెప్పారని వెల్లడి
- -స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న రేవంత్ రెడ్డి
- -పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ లేవన్న ముఖ్యమంత్రి

కల్వకుంట్ల కవిత వ్యవహారం, పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ, కవిత వ్యవహారం పూర్తిగా కుటుంబం, ఆస్తి పంపకాల వివాదమేనని వ్యాఖ్యానించారు. ఒక ఆడబిడ్డపై నలుగురు కలిసి దాడి చేస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు సామాజికంగా బహిష్కరించారని వ్యాఖ్యానించారు. 2014-19 మధ్య కేసీఆర్ కేబినెట్‌లో ఒక్క మహిళ కూడా లేరని గుర్తు చేశారు.
ఉద్యమం పేరుతో కేసీఆర్ కొన్ని వందల మంది పిల్లల ఉసురు పోసుకున్నారని ఆయన ఆరోపించారు. అది ఊరికే పోలేదని


2

## జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యాయి:

-సీఎం చంద్రబాబు


2

# స్కూళ్ల సెలవుల్లో మార్పులు

22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు

2

# ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు

హైదరాబాద్,ఆగస్టు19( ): కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు. మేడిగడ్డ టు మల్లన్న సాగర్ - మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు.


2

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

-

420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు తరుముతారు :కేటీఆర్


2

# స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోలేదు

హైదరాబాద్ మెట్రో విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేటీఆర్ కలిసి అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఎల్ అండ్ టీతో ఒప్పందం చేసుకుంటేనే అనుమతులు ఇస్తామని కేంద్రం చెబుతోందని అన్నారు. కేంద్రంలో ఉన్న కిషన్ రెడ్డి ఇలాంటి మెలికలు పెడుతున్నారని విమర్శించారు.కాళేశ్వరం అక్రమాలపై దర్యాప్తును సీబీఐకి ఇవ్వాలని కిషన్ రెడ్డి పదేపదే డిమాండ్ చేశారని, అలా చేస్తే 48 గంటల్లోనే ఈ కేసు విచారణ చేపట్టేలా చూస్తానని అన్నారని తెలిపారు. సీబీఐకి ఈ కేసును ఇచ్చి ఇన్ని రోజులు అవుతున్నా కిషన్ రెడ్డి ఎక్కడా మాట్లాడటం లేదని అన్నారు. సీబీఐ దర్యాప్తు ఆపాలని కేటీఆర్ కోరడంతో కిషన్ రెడ్డి దానిని అమలు చేశారని ఆరోపించారు. వారిద్దరి మధ్య అవినాభావ సంబంధం ఉందని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోలేదు

స్థానిక సంస్థల ఎన్నికలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి మూడు బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్రపతి నిర్ణయం తీసుకునే గడువు అంశం కోర్టు పరిధిలో ఉందని అన్నారు. దీనిపై సుప్రీంకోర్టు ఏం చెబుతుందో వేచి చూస్తున్నామని తెలిపారు. న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై స్పందించిన ముఖ్యమంత్రి

ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. పార్టీ ఫిరాయింపులపై నిర్దిష్ట నియమాలు ఏవీ స్పష్టంగా లేవని ఆయన అన్నారు. ఎమ్మెల్యేలు పార్టీ మారిన అంశంపై బీఆర్ఎస్ నేతలకే స్పష్టత లేదని అన్నారు. ఆ పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని అసెంబ్లీలో హరీశ్ రావు చెప్పారని గుర్తు చేశారు. 37 మంది కాదని కేటీఆర్ ఇంకో మాట చెబుతున్నారని ఎద్దేవా చేశారు. ఇంటికొచ్చిన వారికి కండువా వేస్తే పార్టీ మారినట్లు అవుతుందా? అని ప్రశ్నించారు.

# ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు

పండుగలకు వస్తే ప్రజలకు పాపమైంది: హరీశ్‌రావు

పండుగలు వస్తే ప్రజలకు పాపమైంది అన్నట్టుగా ప్రజల నుంచి భారీగా దండుకునేందుకు ప్రజలు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హరీశ్‌రావు మండిపడ్డారు. దీనిలోభాగంగా దసరాకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50 శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేస్తామని టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండటం సిగ్గుచేటు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని నిప్పులు చెరిగారు. అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల దోపిడీ.. ప్రయాణికులకు పెను భారంగా మారుతున్నది. పండుగ సంబురం లేకుండా చేస్తున్నది అని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్‌గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి? అని హరీశ్‌రావు నిలదీశారు.

# జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యాయి

ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తిగా తిరోగమనంలో పయనించిందని, విధ్వంసంతో పరిపాలన ప్రారంభించిన వారు విధ్వంసంతోనే చరిత్రలో నిలిచిపోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. జగన్ చేతకాని పాలనలో పోలవరం పనులు రివర్స్ అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో నీటి సమర్థ నిర్వహణపై శాసనసభలో జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. గత పాలకుల అసమర్థత, అహంకారం వల్లే రూ. 400 కోట్లతో నిర్మించిన పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని ఆరోపించారు. కాంట్రాక్టర్లను మార్చవద్దని కేంద్ర జలసంఘం సూచించినా పెడచెవిన పెట్టడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని అన్నారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌ను 2025 డిసెంబరు నాటికి పూర్తి చేసి, పోలవరానికి పూర్వ వైభవం తీసుకొస్తామని చంద్రబాబు సభకు హామీ ఇచ్చారు.

సాగునీటి రంగంపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూ, గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్లక్ష్యాన్ని గణాంకాలతో సహా ఎత్తిచూపారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై రూ. 68,417 కోట్లు ఖర్చు చేస్తే, 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 28,376 కోట్లు మాత్రమే వెచ్చించిందని విమర్శించారు.

తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క ఏడాదిలోనే బడ్జెట్‌లో రూ. 12,454 కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో 72 శాతం పూర్తయిన పోలవరం పనులను, గత ఐదేళ్లలో కేవలం 3.84 శాతం మాత్రమే ముందుకు తీసుకెళ్లారని, ఇది వారి చేతకానితనానికి నిదర్శనమని అన్నారు.

రాష్ట్రంలోని నదుల అనుసంధానం ద్వారానే శాశ్వత నీటి భద్రత సాధ్యమని తాను బలంగా నమ్ముతానని చంద్రబాబు పునరుద్ఘాటించారు. దేశంలోనే తొలిసారిగా గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. రానున్న కాలంలో రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి, ప్రతి ఎకరాకు నీరందిస్తామని స్పష్టం చేశారు.

ఒకప్పుడు రాయలసీమలో వేరుశనగ వేసిన రైతులకు పెట్టుబడి కూడా రాని దుస్థితి ఉండేదని, తాము అధికారంలో ఉన్నప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యతో అల్లాడుతుంటే, శ్రీశైలం ఎడమగట్టు కాలువ నుంచి ఎత్తిపోతల ద్వారా నీరందించి ఆ సమస్యను పరిష్కరించిన చరిత్ర తమదేనని చెప్పారు.

ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రంలోని జలాశయాలు 94 శాతం నిండాయని, సమర్థవంతమైన నీటి నిర్వహణతో భూగర్భ జలాలు కూడా పెరిగాయని సీఎం హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలందరూ తమ నియోజకవర్గాల్లో భూగర్భ జలాలను పెంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. దివంగత ఎన్టీఆర్ సంకల్పించిన హంద్రీనీవా కాలువ ద్వారా 738 కిలోమీటర్ల దూరం నీటిని తరలించి, తన నియోజకవర్గమైన కుప్పం ప్రజల రుణం తీర్చుకున్నానని చంద్రబాబు భావోద్వేగంతో ప్రస్తావించారు.

రూ. 3,800 కోట్లతో 468 చెరువులను నింపే కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు. రాష్ట్ర విభజన సమయంలో పోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపితేనే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేయడం వల్లే, నాడు ప్రధాని మోదీ సహకారంతో ఆ ప్రాజెక్టు ఈ స్థాయికి వచ్చిందని సీఎం తెలిపారు.

# స్కూళ్ల సెలవుల్లో మార్పులు

అమరావతి, ఆగస్టు19

స్కూళ్లకు దసరా సెలవుల తేదీల్లో మార్పు చోటు చేసుకుంది. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ మేరకు ఒక ట్వీట్ చేశారు. పాఠశాలలకు దసరా సెలవులు ఈ నెల 22వ తేదీ నుంచి ఇవ్వాలని ఉపాధ్యాయులు కోరుతున్నారని తన దృష్టికి వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో.. వారి కోరిక మేరకు విద్యా శాఖ అధికారులతో చర్చించి సెలవులపై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీని ప్రకారం.. దసరా పండుగకు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సెలవులు ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో దసరా పండుగకు 12 రోజులు రానున్నాయి. కాగా, అంతకు ముందు స్కూళ్లకు దసరా పండుగ సెలవులను సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు మొత్తం 9 రోజులు ప్రకటించారు. అయితే, దీనిపై పునరాలోచించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి.. మరో 3 రోజులు పెంచుతూ 9 రోజుల సెలవులను కాస్తా 12 రోజులుగా ప్రకటించింది.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

(హైదరాబాద్,ఆగస్టు19(

వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్క లు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లింలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లీం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.?

# పి.కొత్తకోట ఎస్ సి బాలురు వసతి గృహం, మాడెల్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**-ఎం పి ల్యాడ్స్ కింద రూ.25 లక్షలతో చేపట్టి పూర్తి చేసిన పనులకు సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్**

**-వసతి గృహం, పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేస్తాం**

పూతలపట్టు, సెప్టెంబర్ 19:( పి కొత్తకోట ఎస్సి బాలురు వసతి గృహం. మాడెల్ స్కూల్ లో పెరిగిన విద్యార్థుల సంఖ్యను బట్టి అవసరమైన మౌలిక సదుపాయాలకు ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ పూతలపట్టు మండలం పి.కొత్తకోట ఎస్సి బాలురు వసతి గృహం,మాడెల్ స్కూల్, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి ఎంపి ల్యాడ్స్ కింద రూ.25 లక్షలతో పూర్తి చేసిన భవన నిర్మాణాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్.మాట్లాడుతూపి.కొత్తకోట ఎస్సి బాలుర వసతి గృహంలో గతంలో 20 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం వారి సంఖ్య 70 కి పెరిగిందని, వారి వసతికి అనుగుణంగా పంచాయతీ రాజ్ శాఖ ద్వారా విద్యార్థుల గదులకు అవసరమైన మరమ్మత్తులు, అదనపు పడక గదులు మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలపారు. అదే గ్రామంలో ప్రాథమిక పాఠశాలను మాడెల్ స్కూల్ గా అప్ గ్రేడ్ చేయడంతో విద్యార్థుల సంఖ్య 20 నుండి 101కి పెరిగిందని,అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తామన్నారు. వీటితో పాటు ఆర్ ఓ ప్లాంట్, ఐ ఎఫ్ పి ప్యానల్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి గ్రిల్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఎంపి ల్యాడ్స్ కింద మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా సాంఘీక సంక్షేమాధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, సర్పంచి పద్మజారాణి. తాసిల్దార్ రమేష్ బాబు. ఎంపీడీవో నాగరాజు.ఎంఈఓ వాసుదేవన్. వార్డెన్ జయచంద్ర రెడ్డి. హెచ్ఎం మునిరత్నం.పి ఆర్ ఈ ఈ





శ్రీనివాసరావు. ఏ ఈ శ్రీనివాసులు.బాబురావు. సురేంద్రనాయుడు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# హంద్రీ-నీవా కాలువకు గండి

**-నీట మునిగిన పంట పొలాలు**

వీకోట

వి కోట మండల పరిధిలోని మోట్లపల్లి - వెంకటపల్లి గ్రామాల మధ్యన హంద్రీనీవా కాలువకు గండిపడడంతో రెండు గ్రామాల పరిధిలో పంటలు నీట మునిగాయి. అధికారుల నిర్లక్ష్యంతో శ్యామ, నాగిరెడ్డిపల్లి గ్రామాల పరిధిలోని అరటి ఇతర పంటలు నీట మునిగిపోయాయి. దీనికి తోడు గురువారం రాత్రి వీకోట మండలం భారీ వర్షం కురవడంతో హంద్రీనీవా నీరు కాలవల్లో ప్రవహిస్తూ ఉండడంతో గండి పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుప్పంకు కృష్ణా జలాలను తీసుకెళ్తుండడంతో అధికారుల నిర్లక్ష్యంతో తాము పంటలు నష్టపోయామని రైతులు వాపోతున్నారు. అధిక మొత్తంలో నీరు కాలవల్లో ప్రవహిస్తే, లేదా మోటార్లు మురయిస్తే బయటకు పంపే నిమిత్తం వెంట్ ఏర్పాటు చేయవలసి ఉందని, ప్రస్తుతం ఆ ప్రాంతంలో రాళ్లు మట్టి వేసి పూడ్చివేశారని , నీటి ప్రవాహంతో తాము నష్టపోయామన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి తరలిస్తున్న కృష్ణా జలాలు శ్యామ, నాగిరెడ్డిపల్లి, చెరువుల నిండిపోయి వృధాగా అటవీ ప్రాంతం గుండా తమిళనాడుకు తరలిపోతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# పి ఎమ్ ఎఫ్ ఎంఈ పథకం-ఒక వరం లాంటిది.

**చిత్తూరు డి ఆర్ డి ఏ పి డి శ్రీదేవి.**

చిత్తూరు సెప్టెంబర్ 19 ( న్యూస్)పీఎం ఎఫ్ఎంఈ పథకం ఒక వరం లాంటిదని దీన్ని స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలిపారు. శుక్రవారం చిత్తూరు డిఆర్డిఏ సమావేశం మందిరంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ ఉత్పత్తుల పై అవగాహన శిక్షణకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిమాట్లాడుతూప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పీఎం ఎఫ్ఎంఈ) సంఘసభ్యులుపారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఈ పథకం ఎంతోదోహదపడుతుందన్నారు. వ్యవసాయం దాని అనుబంధ శాఖల పై అవగాహన ఉన్న ప్రతి ఒకరు ఈపథకాన్నివినియోగించుకోవచ్చని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారానికి అన్ని విధాలుగా తోడ్పాటు అందించి ఆధునిక సాంకేతితో సంఘటితరంగాల్లోవ్యాపారస్తులుగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లా టమోటా, మామిడి, బెల్లం జామ తదితర ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అణువైన ప్రాంతమని. దీన్ని దృష్టిలో ఉంచుకుని చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. ఈ పథకం ద్వారా యూనిట్ వ్యయంలో లబ్ధిదారుల వాటా 10 శాతం




పెట్టుబడిగా పెడితే ప్రభుత్వం బ్యాంకు ద్వారా 90 శాతం రుణ సౌకర్యం కల్పించడంతోపాటు 35 శాతం సబ్సిడీరూపంలోఅందిస్తుందన్నారు.ఈ వ్యాపారానికి సంబంధించి ఆధునిక పద్ధతులు, పరికరాలు వినియోగం, తదితర రంగాల్లో శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ఈ రంగాలపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఇందుకు వ్యవసాయం దాని అనుబంధ శాఖల అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారన్నారు. హార్టికల్చర్ డిడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మధ్య తరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు మంచి అనువైన వాతావరణం ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వంఅందించేప్రోత్సాహాలను అందిపుచ్చుకొని యూనిట్లు ఏర్పాటు చేస్తే లాభదాయకంగాఉంటుందన్నారు. ఇందుకు తమ శాఖ ద్వారా సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నార ఈ సందర్భంగా ప్రోసెసింగ్ పరిశ్రమల స్థాపన, ప్రభుత్వపరంగా చేయూత, మార్కెటింగ్, ఆధునిక పద్ధతులు పరికరాలు వినియోగం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారుఈ కార్యక్రమంలోఫుడ్ప్రాసెసింగ్యూనిట్ ప్రతినిధి మ్యాజ్యూస్, డిపిఎం రవికుమార్, ఏపీఎం మధు, ఏపీఎం సుబ్బా రెడ్డి, ఏపీఎం గోపాల్ రెడ్డి, ఏపీఎం హేమ పలువురు స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వీకోటలో సబ్ట్సేషన్ల నిర్మాణం సత్వరమే పూర్తి చేయండి..

వి కోట

వీకోట మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న లింగాపురం,అన్నవరం విద్యుత్ సబ్ట్సేషన్ల పనులను సత్వరమే పూర్తి చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు ట్రాన్స్కో ఎస్సీ ఇస్మాయిల్ కోరారు. శుక్రవారం వి కోట మండల పరిధిలో పర్యటించిన ఎస్సీ ని కలిసిన ఆయన ట్రాన్స్కో లో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలపై చర్చించారు. మండల పరిధిలో లో ఓల్డ్ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. పట్టణ పరిధిలో చాలాచోట్ల కొత్త సర్వీసుల వినియోగం వల్ల లోఓల్డ్ సమస్య ఏర్పడుతుందని అక్కడ అవసరమైన లోడ్ మేరకు అదనపు ట్రాన్స్ఫార్మర్ నియమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట ఈ ఈ , ఏడిఈ, ఏఈ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# సోంపురంలో రేషన్ షాప్‌ను ఏర్పాటు చేయాలి.

## -బీఎస్పీ గద్వాల అసెంబ్లీ కార్యదర్శి దేవన్న



గద్వాల్, జిల్లా ప్రతినిధి రమేష్(శుభోదయం న్యూస్): ధరూర్ ధరూర్ మండల పరిధిలోని సోంపురంలో ఉప చౌక ధర దుకాణాన్ని ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల అసెంబ్లీ కార్యదర్శి దేవన్న కోరారు. రేషన్ బియ్యం తీసుకోవడానికి సమీపంలోని పారుచర్ల గ్రామానికి వెళ్లవలసి వస్తుందని.. వయోవృద్ధులు, దివ్యాంగులు, మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నరేందర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చౌక ధర దుకాణాన్ని ఏర్పాటు చేయడానికి కావలసిన జనాభా గ్రామంలో ఉందన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకోవడానికి స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నారని ఆయన అధికారులకు విన్నవించారు. జనాభా దామాషా ప్రకారం సోంపురంకు ఉప చౌకదార దుకాణాన్ని ఏర్పాటు చేయవలసి ఉందని విన్నవించారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని గ్రామంలో చౌకధర దుకాణం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గ్రామ ప్రజలు ఎర్రన్న, లాజర్, చంద్రశేఖర్, ప్రేమ రాజు,గోవిందు, రవి ఉన్నారు.!!

# స్పందనకు వందనం

## స్పందించిన మున్సిపాలిటీ కమిషనర్ మరియు మున్సిపల్ ఎలక్ట్రికల్ సిబ్బంది




గద్వాల్, జిల్లా ప్రతినిధి రమేష్(శుభోదయం న్యూస్): జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రం లో గత 15 రోజుల కిందట కృష్ణవేణి చౌక్ నుంచి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు మరియు కృష్ణవేణి చౌక్ నుంచి నది అగ్రహారం రోడ్డు కు గల వెలగని సెంట్రల్ లైటింగ్స్ అట్టి వార్తను సోషల్ మీడియా లో పేట్టడం జరిగినది.అట్టి వార్తకు స్పందించిన మున్సిపాలిటీ కమిషనర్ మరియు మున్సిపాలిటీ ఎలక్ట్రికల్ సూపర్వైజర్ సూర్యనారాయణ తో పాటు సిబ్బంది హనుమంతు, రమేష్, సత్యం,మధు, నాగేష్ అట్టి సెంట్రల్ లైటింగ్స్ వర్క్ చేయడం జరిగినది. అలాగే లైట్లు ఫెయిల్ అయినవి తీసేసి కొత్త లైట్లు వేయించడం జరిగింది.మున్సిపాలిటీ కమిషనర్ కు మరియు మున్సిపాలిటీ ఎలక్ట్రికల్ సిబ్బందికి పట్టణ ప్రజలు ధన్యవాదములు తెలిపారు

# అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవ వేడుకలు.

## -రేగొండ సూపర్వైజర్ సంధ్య



రేగొండ మండల, రిపోర్టర్ మంతెన సురేష్(శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో పిల్లల శారీరక అభివృద్ధికి సరైన పోషకాలు అందించినప్పుడు పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని ఐసిడిఎస్ రేగొండ సూపర్వైజర్ సంధ్య పేర్కొన్నారు.. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని పోషణ మహోత్సవం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా నాలుగవ అంగన్వాడి కేంద్రంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరమని, చిన్నారులు ఆరోగ్యం గా ఉంటారన్నారు. పోషణ అలవాట్ల గురించి , శుద్ధి తాగునీరు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత తీసుకోవాల్సిన ఆహార జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదల శారీరక మానసిక వికాసం కోసం అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నామాల రజిత, బొట్ల విమల, బండి ఉమ, మడగాని సుజాత, అయా శ్రీలత, మరియు తల్లిదండ్రులు వేణు, నాగరాజు, సత్యనారాయణ, హేమంత్, సిద్దార్థ,ఆనంద్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీలు చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ ,మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట మోడల్ స్కూల్ ను శుక్రవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, మోడల్ స్కూల్లో అన్ని సదుపాయాలు,బస్సు సౌకర్యాన్నికల్పిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు ఉపాధ్యాయులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి- డివైఎఫ్ఐ డిమాండ్!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి రమేష్(శుభోదయం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే అమలు చేసి,యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ ) జిల్లా కన్వీనర్ ఉప్పేర్ అంజి డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏ ఓ భూపాల్ రెడ్డి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేస్తామని యువతకు హామీ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి యువత గెలిపిస్తే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు.ఆర్భాటంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రకటించి నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు మాత్రం తీసుకున్నదని,అమలుకు ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.50 వేల నుండి నాలుగు లక్షల వరకు నిరుద్యోగ యువతకు రుణాలు అందించి వారి స్వయం ఉపాధికి సహకరిస్తామని చెప్పిన ప్రభుత్వం,పథకం అమలులో ఎందుకు కాలయాపన చేస్తున్నదని ప్రశ్నించారు.నెలకు 4000 చొప్పున యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని యువతను నమ్మించి,ఇప్పుడు ఆ హామీయే ఇవ్వలేదని మాట మారుస్తున్నదని విమర్శించారు.కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా ఉపాధి లేక ఉద్యోగ అవకాశాలు రాక నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి,నైపుణ్యాలను పెంపొందించి యువతకు ఉపాధి కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం సైతం స్కిల్ ఇండియా,యంగ్ ఇండియా, స్టాటప్ పేరుతో ఆర్భాటాలు చేయడం తప్ప నిరుద్యోగ యువతకు చేసిందేమీ లేదన్నారు.తక్షణమే నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి దరఖాస్తు



చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహకారం అందించాలని,యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువజనులు కొండల్,అంజి, రాజు, ఆంజనేయులు, అంజి, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల పాలనను గాలికి వదిలిన ప్రభుత్వం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్

వలిగొండ, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలునిర్వహించకుండా గ్రామ పంచాయతీల పాలనను ప్రభుత్వం గాలికి వదిలేస్తుందని దీనివల్ల గ్రామాల్లో స్థానిక సంస్థలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఏర్పడి రెండో సంవత్సరం సమీపిస్తున్న గ్రామపంచాయతీలకు ఎన్నికల నిర్వహించకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలు తీష్ట వేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.శనివారం పొద్దుటూరు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఏర్పాటుచేసిన రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించకపోవడం దీనివల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు గ్రామాల్లో రోడ్ల సమస్య, డ్రైనేజీల సమస్య, వీధిలైట్ల సమస్య, తోపాటు ఇటీవల కురుస్తున్న అకాల వర్షాల కారణంగా రోడ్లపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతున్నాయని అయినా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు పట్టించుకునే పరిస్థితులు లేవని నిధుల లేమితో అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని అన్నారు,వెంటనే గత రెండు సంవత్సరాలుగా నూతన పెన్షన్ లేక వృద్ధులు వికలాంగులు వితంతువులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నూతన పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.భీమ లింగం కాల్వలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు పొద్దుటూరు నుండి వరకట్పల్లికి వెళ్లే మూసి పై హై లెవెల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాజకీయ జోక్యాన్ని పెంచి పోషిస్తుందని దీంతో అనేకమంది పేదలు లబ్ధిదారులుగా గుర్తించబడలేకపోతున్నారని రాజకీయ జోక్యాన్ని వెంటనే నివారించాలని డిమాండ్ చేశారు.ఈ శిక్షణ



తరగతులలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి,జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, భూమి మాధవి, ఏలే కృష్ణ,బూడిద మణెమ్మ, నాయకులు పల్సం బాలయ్య,బత్తుల నరసింహ, కోరబోయిన బుచ్చయ్య, భూమి బాల శంకర్,ఉండ్రాటి పాపయ్య,బొడ్డు శంకర్, పల్సం శ్రీకాంత్,కోరబోయిన మహేష్, తాళ్ల రవి, కోరబోయిన కిరణ్, బత్తిని అంజమ్మ,పలుసం పులమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన బీటి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

## సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్

వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):వలిగొండ నుండి భువనగిరి వరకు పూర్తిగాగుంతలమయమై అధ్వానంగా మారిన బీటీ రోడ్డు మరమ్మత్తుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం నశించాలని రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.శుక్రవారం ఏదుల్లగూడెం స్టేజి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తులపై డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి గత ఆగస్టు నెల 14 వ తేదీన అక్కంపల్లి, మాందాపురం గ్రామాల్లో ఏర్పడిన గుంతల్ని పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశాలు ఇచ్చిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎందుకో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.దీనిపై ఎమ్మెల్యే స్పందించాలని నిధులు లేక పనులు చేయడం లేదా,నిధులు ఇస్తానన్న అధికారులు స్పందిస్తలేరా ప్రజలకు సమాధానం కావాలని అన్నారు.రోడ్డు అద్వానంగా మారడం పెద్ద ఎత్తున గుంతలు పడడంవల్ల అనేకమంది ద్విచక్ర వాహనదారులతో పాటు ఆటో లాంటి చిన్న వెహికల్స్ రెగ్యులర్గా యాక్సిడెంట్లకు గురవుతున్నాయని దీంతో ప్రజలకు గాయాలు కావడం జరుగుతుందన్నారు, ప్రజల ప్రాణాలు పోతనే పట్టించుకుంటారా అని అధికారులను ప్రశ్నించారు,ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించని పక్షంలో పరిసర గ్రామాల ప్రజలని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన



కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, భూమి మాధవి, బూడిద మనమ్మ, శాఖ కార్యదర్శి పలుసం లింగం, నాయకులు బత్తుల నరసింహ, భూమి బాల శంకర్, బొడ్డు శంకర్, లలిత, అంజమ్మ, లత, పూలమ్మ, పార్వతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# పహాడీ హనుమాన్ దేవాలయం అభివృద్ధి ఘనత కాంగ్రెస్ పార్టీది..

## - దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ కమిటి



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్( శుభోదయం న్యూస్):పహాడి హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కాంగ్రెస్ పార్టీ అప్పటి ఎమ్మెల్యే జయసుధ, ఎంపి అంజన్ కుమార్ యాదవ్ హయాం లోనే అభివృద్ధి కి పునాది వేసింది అని అన్నారు. పదేళ్లలో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకునే వారికి ఆలయము యొక్క పైకప్పునుండి వర్షం పడినప్పుడు నీళ్లు కురుస్తుంటే , ఆలయ ప్రాంగణం అంతా బురదమయమై భక్తులు జారిపడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు పది సంవత్సరాల అభివృద్ధి చేసినప్పుడు ఆలయం యొక్క స్లాబ్ లీకేజీ ఎలా అవుతుంది. భక్తులకు ఇప్పుడున్న సౌకర్యం అప్పుడు ఎందుకు చేయలేకపోయారు. ఆలయంలోపల ప్లంబింగ్ వర్క్, ఫ్లోరింగ్ వర్క్, గోడలు లీకేజ్ కాకుండా, పెయింటింగ్ వర్క్స్ అన్ని అభివృద్ధి ప్రస్తుత మూడు నెలల కమిటీ మాత్రమే చేయగలిగింది అన్నారు. గత పది సంవత్సరాలుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిటీలే వేయలేదు. భక్తుల సౌకర్యము పట్టించుకోనే లేదు. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే తనయుడు ఆలయ భూమిని కబ్జా చేస్తుంటే, ప్రస్తుత దేవాలయ కమిటీ నే అడ్డుకుంది అని అన్నారు. ప్రస్తుతం దేవాలయం అభివృద్ధిని చూసి భక్తులు రోజు రోజుకి పెరుగుతూ ఉంటే కొందరు ఓర్వలేక ఏమి చేయాలో అర్థంకాక కకా వికలం అవుతున్నారు.

# చిప్పకుర్తి శ్రీనివాస్ కు నందమూరి తారక రామారావు జాతీయ అవార్డు...

మంచిర్యాల జిల్లా(శుభోదయం న్యూస్): మంచిర్యాల జిల్లాకు చెందిన ప్రముఖ చిత్రకారుడు, చిత్రకళా ఉపాధ్యాయుడు, చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ చిప్పకుర్తి శ్రీనివాస్ కి విజయవాడ లో జరిగిన మదర్ సర్వీస్ సొసైటీ మూడవ వార్షికోత్సవం జరిగిన సందర్భంగా నందమూరి తారక రామారావు జాతీయ అవార్డు-2025 ను అందించారు... రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా పలు రాష్ట్రాల నుండి వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి ఈ సత్కారం చేసారు... శ్రీనివాస్ చిత్రకళా రంగానికి



తనదైన శైలి లో సేవ చేస్తూ ఎంతో మందికి చిత్ర కళలో శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాద్ రావు తో పాటు ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ సినిమా హీరోయిన్ రజిత షాండే గార్ల చేతుల మీదుగా శ్రీనివాస్ ని అభినందించి ఘనంగా సన్మానించారు... మంచిర్యాల జిల్లా చిత్రకారులు శ్రీనివాస్ కి అభినందనలు తెలిపారు. శీనివాస్ సొసైటీ బాధ్యులకు, జిల్లా చిత్రకారులకు కృతజ్ఞతలు తెలిపారు...

# దళిత మహిళ ఆత్మహత్యకు బాధ్యురాలైన కార్యదర్శిని సస్పెండ్ చేయండి

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య

రామాయంపేట(శుభోదయం న్యూస్): దళిత మహిళ ఆత్మహత్యకు కారకులైన పంచాయతి కార్యదర్శిని సస్పెండ్ చేసి నిష్పక్షపాతంగా వాచారణ చేయాలని,బాధిత కుటుంబానికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.చేగుంట మండలం పొలంపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి స్రవంతి వేధింపులను భరించలేక ఆత్మహత్య చేసుకున్న దళిత మహిళ కొండి లక్ష్మి కుటుంబాన్ని శుక్రవారం నాడు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య పరామర్శించారు. 75 ఏళ్ళ స్వతంత్ర భారతంలో దళితుల పై కుల వివక్ష,అవమానాలు జరగడం బాధకరమన్నారు.లక్ష్మి ఆత్మహత్యకు గల కారణాలను ఆమె భర్త అంజయ్య,కుటుంబ సభ్యులను గ్రామస్తులను పోలీసు,రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.మురికి కాలువను శుభ్రం చేయాలన్న పాపానికి పంచాయతి కార్యదర్శి స్రవంతి కులం పేరుతో దూషించి,దాడి చేసి,కాళ్ళు మొక్కించుకొని పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టడంతోనే నా బార్య లక్ష్మీ



ఆత్మహత్య చెసుకుందని మాకు న్యాయం చేయాలని రోదిస్తూ కోరారు.మంచినీటి కొరతవుందని,మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని చెప్పిన కార్యదర్శి పట్టించుకొవడం లేదని వివరించారు.దళిత మహిళ లక్ష్మి ఆత్మహత్యకు కారణమైన పంచాయతి కార్యదర్శిని సస్పెండ్ చేయాలని,అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ చైర్మన్ కు విన్నవించారు.అధికారుల హామీ ప్రకారం బాధిత కుటుంబానికి భూ పంపిణి చేయాలని,లక్ష్మీ



కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలని బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.వెంటనే స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య వేంటనే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చెసి దళిత మహిళ లక్ష్మీ ఆత్మహత్యకు కారకురాలైన పంచాయతి కార్యదర్శి స్రవంతిని సస్పెండ్ చేసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు సామాల అశోక్,కొండి స్వామి రామాయంపేట సిఐ,చేగుంట ఎస్.ఐ,ఎంపిడిఓ,ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రామాయంపేట ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన సీఈవో ఎల్లయ్య



రామాయంపేట(శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా రామాయంపేట మండల ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం నాడు జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పీఎం ఆవాస్ యాప్ సర్వేను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న పలు రికార్డులను క్షుణంగా పరిశీలించారు.పీఎం సర్వే విషయమై సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ శాజీలోద్దీన్ మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతిలోకి చేరిన లావణ్య గౌడ్ మరి అనుచరులు..




రామాయంపేట(శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా రామాయంపేట పట్టణానికి చెందిన తుజాల లావణ్య గౌడ్ ఆమె అనుచరులు తెలంగాణ జాగృతి సీనియర్ నాయకురాలు శైలజ గౌడ్ సమక్షంలో తెలంగాణ జాగృతిలోకి గురువారం నాడు చేరారు.తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా లావణ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి సేవలను విస్తృతం చేయడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.తెలంగాణ జాగృతిలో చేరినందుకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మరియు పార్టీ అనుచరులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాగృతి నాయకురాళ్లు అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్బంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది

జిన్నారం(శుభోదయం న్యూస్): గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవాపక్షం (సేవ పక్వాడ్)లో భాగంగా జిన్నారం మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి పాల్గొన్నారు. సేవా పక్షంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి జిన్నారం మండల శాఖకు మంచి మనసుతో రక్తదానం చేసిన బిజెపి కార్యకర్తలకు మోడీ అభిమానులకు పేరుపేరునా జిల్లా అధ్యక్షురాలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు కురుపల్లి



నర్సింగరావు, వంగేటి రాజిరెడ్డి, జిల్లా కౌన్సిలర్ నెంబర్ పూదూరి సుధాకర్, నల్లగండ్ల అశోక్ కుమార్, మద్దూరి రాజు, మండల ప్రధాన కార్యదర్శిలు మద్దూరు మాణిక్యం ఠాగూర్, రమణాసింగ్, మండల ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకటేష్, సీనియర్ నాయకులు కమ్మరి కృష్ణ, ఎరుపుల వీరేష్, బయన్న మహేష్, దుబ్బ శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ ఎం మహేష్, పల్నాటి శ్రీనివాస్, భవాని శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జ్ పటేల్ బాలయ్య, కొరివి దేవేందర్, దేవుని



గారి రాములు ఆది శేఖర్, పద్మారావు, బాజా రమేష్, సుధాకర్ గౌడ్, బూత్ అధ్యక్షులు బుక్క బిక్షపతి, లడ్డు, ప్రవీణ్,ఈ రాజు, ఠాగూర్ వికాసింగ్, ఠాగూర్ భవాని సింగ్, వడ్ల సత్యనారాయణ, గంగు లక్ష్మణ్, నాయకులు కొరివి రమేష్, పి అశోక్,సత్యనారాయణ అశోక్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువ జన సంఘం ఆవిర్భావ దినోత్సవం కరపత్రాల ఆవిష్కరణ



మంగపేట మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):
మంగపేట మండలం రాజుపేట అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్ర వారం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రి. నెం. 1033/77 మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ ప్రధాన కార్యదర్శి జానపట్ల జయరాజు ఆధ్వ ర్యంలో సెప్టెంబర్ 21 తేదీన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజ న సంఘం 49వ ఆవి ర్భావ దినోత్సవం కర ప త్రాలను ఆ సంఘం నాయకులు ఆవి ష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్య దర్శి దికొండ కాంతారావు,సీనియర్ నాయకులు కర్రీశ్యాంబా బు,బియ్యం శ్రీను,కర్రీ శ్రీను,నిమ్మ గడ్డ ప్రవీ ణ్,మంచాల నాగేంద్ర కుమార్,పూసల నర సింహరావు,గాదె శ్రీని వాస్ చారి,యాసం హరీష్,గంధం కిషోర్, లకుమళ్ళ వెంకట కృష్ణ,తెల సురేష్, బోడ ప్రసాద్,పతేమ్ సందీప్,సామెల్, సిద్దు,మొద్దుల రా కేష్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్నటువంటి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు

మంగపేట,మండల రిపోర్టర్ /తులసి(శుభోదయం న్యూస్): ములుగు శుక్రవారం రోజున ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్నటువంటి డైలీ వేజ్ వర్కర్లు మరియు ఔట్సోర్సింగ్ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరుగుతుంది. వీరి సమ్మెకు మద్దతుగా ములుగు జిల్లా కేంద్రం లో ఎస్ టి హాస్టల్ గేటు ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోగిల బాలు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్నటువంటి డైలీ వేజ్ వర్కర్లు మరియు ఔట్సోర్సింగ్ కార్మికుల వేతనాలు విడుదల చేయకుండా వారి శ్రమదోపిడి చేస్తుందని అన్నారు. డైలీ వేజ్ వర్కర్ల మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెండింగ్లో ఉండడం వలన కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితిలో వారు దిగజారిపోయారని అన్నారు. కార్మికులు సమ్మె బాటలో ఉంటే అందులో ఉన్నటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులతో వంటలు చేస్తున్నటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది కావున వెంటనే విద్యార్థులతో వంటలు చేపిస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని వారు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్నటువంటి కార్మికుల తో




వెంటనే చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వారి సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి,రోహిత్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ మహిళాల పూర్తిస్థాయి గ్రామ కమిటీలు



మంగపేట /మండల రిపోర్టర్ తులసి(శుభోదయం న్యూస్ ): మంత్రి సీతక్క , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ , మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి , ములుగు జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమని, జిల్లా బ్లాకు కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గీకూరు భాగ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మహిళా మంగపేట మండల అధ్యక్షురాలు శానం నిర్మల ఆధ్వర్యంలో శుక్రవారం రోజునా మండలంలో ఉన్న పూర్తి స్థాయి గ్రామాలల్లో కాంగ్రెస్ మహిళా గ్రామ కమిటీలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చింతా చంద్రావతి, పాయం అనిత, సుష్మిత, మహిళలు పాల్గొన్నారు.

# కలెక్టర్, ఎస్పీలను కలిసిన జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే



జుక్కల్ /ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్(శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో వరద నష్టాన్ని అంచనావేసి వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఇటీవల కురిసిన భారీవర్షాల కారణంగా భారీఎత్తున పంటనష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని కోరారు. అనంతరం ఎస్పీ రాజేష్ చంద్రను సైతం మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కలిశారు. నియోజకవర్గంలో పరిస్థితిపై చర్చించారు.



# జననేత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

మంగపేట/మండల రిపోర్టర్ తులసి(శుభోదయం న్యూస్): మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం ముందు మన ప్రియతమ నాయకుడు నిస్వార్థ ప్రజా సేవకులు ప్రతిక్షణం ప్రజాహితమై నిత్యం ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజలే కుటుంబ%శీ% గా భావించి నిత్యం ప్రజల మధ్యన ఉండే తండ్రికి తగ్గ తనయుడు అక్క అడుగుజాడల్లో నడుస్తూ నిత్యం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ను బలోపేతానికి కృషి చేస్తూ సీనియర్ జూనియర్ అనే లేకుండా సమన్వయం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి గడపగడపన తీసుకెళ్లేందుకు దిశా నిర్దేశం చేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క సోదరుడు బీసీ



ముద్దుబిడ్డ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పెద్దలు శ్రీ పైడాకుల అశోక్ అన్న జన్మదిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఈ కార్యక్రమం లో...జిల్లా, మండలాల అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల కమిటీ, గ్రామాల అధ్యక్షులు, జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# వైద్య సిబ్బందిపై పంచాయతీ కార్యదర్శి చిందులు

## -ఎవరిని అడిగి సచివాలయంలోకి వచ్చారు..?

నల్లచెరువు, మండలం రిపోర్టర్ మాలిక్ భాషా(శుభోదయం న్యూస్):ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సచివాలయంలోకి వచ్చిన వైద్య సిబ్బందిపై పంచాయతీ కార్యదర్శి చిందులు వేసి, ఎవరిని అడిగి సచివాలయంలోకి వచ్చారని ముందు బయటకు వెళ్ళండని పంచాయతీ కార్యదర్శి ప్రవర్తించిన తీరు శుక్రవారం మండల కేంద్రం పి.కొత్తపల్లి పంచాయతీలో చోటుచేసుకుంది.కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వస్థ నారీ-సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పి.కొత్తపల్లి పంచాయితీలోని సచివాలయంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి కల్పన రెడ్డి, సీడిపిఓ వెంకట లక్ష్మి,స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరై మహిళలకు అవగాహన కల్పిస్తున్న సమయంలో అక్కడకు వచ్చిన పంచాయితీ కార్యదర్శి లోహిత కార్యక్రమం ఎవరిని అడిగి సచివాలయంలో నిర్వహిస్తున్నారు..? నా అనుమతి లేకుండా.. ఇక్కడ కూర్చోవడానికి కూడా వీలు లేదు.. ఇక్కడినుండి వెళ్లిపోండి అంటూ అక్కడున్న అధికారులపై చిందులేసారు.మహిళ కోసం ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం అని కూడా చూడకుండా.. పంచాయితీ కార్యదర్శి మండల అధికారులను సైతం సచివాలయం నుండి వెళ్లి పోవాలని హుకుం జారీ చేశారు. ఆమె ప్రవర్తన తీరుకు అధికారులు సైతం నివ్వెరపోయారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం సర్ది చెప్పినప్పటికీ వినకపోవడంతో అధికారులు ఇక చేసేదేమి లేక కార్యక్రమం అర్ధాంతంగా అక్కడి నుండి స్థానిక అంగన్వాడీ పాఠశాలలోకి మార్చారు. పంచాయతీ కార్యదర్శి తీరుపై గ్రామస్తులు సైతం తప్పు బట్టారు. అయితే గురువారం పంచాయతీ కార్యదర్శికి సచివాలయంలో కార్యక్రమం నిర్వహిస్తామని అధికారులు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు.



కార్యదర్శి లోహిత సైతం కార్యక్రమం నిర్వహణకు గురువారం అంగీకరించిందని అధికారులు తెలిపారు.అయితే శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించడానికి వచ్చిన అధికారులపై కార్యదర్శి చిందులు వేసిందని తెలిపారు.కార్యదర్శి తీరుపై జిల్లా అధికారులకు పిర్యాదు చేయనున్నట్లు మండల వైద్యాధికారులు తెలిపారు



# ఓటర్ల జాబితాలో అవకతొకలు నిర్మూలించాలి..

### కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి..

బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్): దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా అవతవకలను నిర్మూలించేందుకు మరియు భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ ఉద్యమంలో భాగంగా, ఏఐసిసి మరియు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు బద్వేల్ లోని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో బద్వేల్ లో ఉన్నటువంటి అన్ని అన్ని మండలాలలో ఈ కార్యక్రమంలో భాగంగా ఒక లక్ష సంతకాలను ఓటర్ వివరాలతో పాటు సేకరించాలని సూచించారు అంతేకాకుండా బద్వేల్ నియోజకవర్గం లో ప్రతి మనిషికి ఒక ఓటు మాత్రమే ఉండే విధంగా ఎలక్షన్ కమిషన్ నిర్ణయం తీసుకునే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమాన్ని కూడా చేయాలని అక్కడున్న ఓటర్ల వివరాలతో పాటు వాళ్ళ సంతకాలను సేకరించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అచ్యుతరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి , బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష , బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నరసింహ, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కాశినాయన మండల పార్టీ అధ్యక్షుడు పుల్లురు పెద్ద ఖాజవల్లి, గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య ,బి. కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గుర్రప్ప , కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసుబ్బయ్య, బాబు, శేఖర్ రెడ్డి, అస్లాం, నాయబ్ రసూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా మహోత్సవాలు..




బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్): బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో వెలిసియున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దసరా ఉత్సవాలు ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వస్తున్నట్లు ఆర్యవైశ్య అమ్మవారిశాల అధ్యక్షుడు అయ్యపు వెంకటసురేష్ బాబు తెలిపారు. అమ్మవారిశాల నందు ఆర్యవైశ్య సంఘం సభ్యులుచే దసరా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ 22 వ తేదీ నుంచి నుంచి అమ్మవారు రాజ రాజేశ్వరి, శ్రీ శారద దేవి, శ్రీ భవానీ దేవి, శ్రీ అన్నపూర్ణ దేవి, శ్రీ వనవి హరిణి దేవి, శ్రీ ధనలక్ష్మీ దేవి, శ్రీ బాలా త్రిపురసుందరి దేవి, శ్రీ సరస్వతీ దేవి, శ్రీ మహిషాసుర మర్దిని దేవి, శ్రీ గాయత్రీ దేవి, శ్రీ విజయలక్ష్మి దేవి, అలంకారంలో వుంటారని మరియు ఆరోజే గ్రామోత్సవం,షమీ దర్శనం, వసంతోత్సవం అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుంకు సురేష్ బాబు, కోశాధికారి,దుగ్గి శెట్టి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షుడు యాదాళ్ళ వెంకట సుబ్బయ్య, మహిళ మండలి అధ్యక్షురాలు పబ్బతి లక్ష్మీదేవి, సుంకు పెద్ద సిద్ధయ్య, నాగేశ్వర రావు, సుబ్బారావు, చిన్న సిద్ధయ్య, పబ్బతి నాగేశ్వర రావు, పత్తి వెంకటేశ్వర్లు, అమరావతి బ్రహ్మం, ఆర్యవైశ్య సంఘం మహిళలు, తదితరులు పాల్గొన్నారు



# "స్వస్థ్ నారి - సశక్త్ పరివార్" అభియాన్ ప్రారంభం.

సిద్ధవటం, మండల విలేఖరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్): నారా చంద్రబాబు నాయుడు గారి నెత్రుత్వం లో, నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు, రాజంపేట ఇంచార్జి జగమోహన్ రాజు గారి ఆధ్వర్యంలో ఈరోజు సిద్దవటం మండలం టక్కోలు హెల్త్ సెంటర్ లో "స్వస్థ్ నారి %-% స శక్త్ పరివార్ అభియాన్" శుభారంభం ఘనంగా జరిగింది. మహిళల ఆరోగ్యాన్ని కాపాడుతూ, కుటుంబాలను సశక్తం చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, అభియాన్ 'ప్రాముఖ్యతను వివరించారు. మహిళల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అని, ప్రతి ఇంటిలో స్త్రీ ఆరోగ్యవంతంగా ఉంటే కుటుంబం సశక్తంగా నిలుస్తుందని ఆయన అన్నారు.

అభియాన్ ద్వారా మహిళలకు ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు, పోషకాహారంపై సూచనలు, మరియు తల్లి-శిశు సంరక్షణ సేవలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

పొన్నోలు కొత్తపల్లి వైద్యధికారి డాక్టర్ రంగలక్ష్మి, సూపవైసరి స్టాఫ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, %ూచీవీం% మరియు టక్కోలు సచివాలయం సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్,%×జ౯ా% స్టాఫ్ టక్కోలు హెల్త్ సెంటర్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అట్లూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్థ్ నారీ స శక్త్ పరివార్

### - ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా మేడం...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమం అక్టోబర్ 2 వరకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరుగుతుంది అని కావున మహిళలు మీకు ఉన్న అనారోగ్యాలు తెలుసుకొని చికిత్స పొంది మీ యొక్క ఆరోగ్య సమస్యలను నయం చేసుకొని ఆరోగ్యవంతంగా,శక్తివంతంగా తయారు కావాలని సూచించడం జరిగింది.అనంతరం మహిళలకు, గర్భిణీలకు,పిల్లలకు సంబంధించిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ రెడ్డి,నాయకులు శ్రీ సూర రెడ్డి,శ్రీ మాధవ రెడ్డి,జిల్లా కార్యదర్శి శ్రీ బ్రహ్మ నంద రెడ్డి,శ్రీ మల్లికార్జున రెడ్డి, డీలర్ శ్రీ రామకృష్ణా రెడ్డి,శ్రీ ఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఎల్లమ్మ, సుబ్బరాయుడు, శ్రీ వరికుంట్ల ఓబుల్ రెడ్డి, శ్రీ లక్ష్మి నరసా రెడ్డి, శ్రీ గంగి రెడ్డి,శ్రీ రమణయ్య ఇతర ముఖ్యమైన నాయకులు,డాక్టర్స్,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు



# శ్రీ సరస్వతి విద్యా మందిర్ లో శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమం.

తనకల్లు(శుభోదయం న్యూస్): ఈరోజు శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కదిరి డివిజన్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులందరికీ శక్తి యాప్ గురించి అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నరేష్ మాట్లాడుతూ శక్తి యాప్ ని మీరు ఆపదలో ఉన్న సమయాలలో ఎక్కడున్నా కూడా ఈ యాప్ ద్వారా మీరు పోలీస్ శాఖను ఫిర్యాదు చేయవచ్చు అని తెలుపడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సనత్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించే దిశగా నూతన బోర్ ఏర్పాటు



నల్లచెరువు, మండలం రిపోర్టర్ మాలిక్ బాషా(శుభోదయం న్యూస్): గ్రామ ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా సర్పంచ్ పంచరత్నమ్మ గ్రామంలో నూతన బోర్ మోటార్ ఏర్పాటు చేశారు.మండల పరిధిలోని కే.పూలకుంట చెరువు నుండి నల్లచెరువు మేజర్ పంచాయతీ గ్రామానికి నీటి సరఫరా అవుతుంది.అయితే అక్కడ ఏర్పరిచిన బోరు మోటర్ గత కొద్ది రోజుల క్రితం పాడైపోవడంతో మేజర్ పంచాయతీలో పలు కాలనీలకు గత కొద్దిరోజులుగా నీటి సరఫరా ఆగిపోయింది.సమస్యను గ్రామస్తులు గ్రామ అధికారులకు,సర్పంచ్ పంచరత్నమ్మ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన సర్పంచ్ శుక్రవారం కే.పూలకుంట గ్రామంలోని చెరువులో పాడైపోయిన బోరును తొలగించి నూతన బోరును అమర్చారు.నూతన బోరు మోటర్ తో గ్రామంలో ప్రతి ఇంటికి సకాలంలో నీరు సరఫరా అవుతాయని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు సర్పంచ్ కృషి వల్ల ఎన్నో రోజులుగా ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులు తొలగిపోతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఏమో రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ కవిత,పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్,సర్పంచ్ భర్త ఉత్తన్న,తలమర్లవాండ్లపల్లి సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి రూ.2 లక్షలు ఆర్థిక విరాళం..




నల్లచెరువు, మండలం రిపోర్టర్ మాలిక్ బాషా(శుభోదయం న్యూస్):మండల కేంద్రం నల్లచెరువు అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మారెమ్మ స్వామి అమ్మవారి ఆలయ నిర్మాణానికి గ్రామంలోని ఎల్లమ్మ స్వామి వీధిలో నివాసం ఉంటున్న జిల్లా చేనేత కార్యదర్శి బండి ప్రతాప్ తన తండ్రి రామచంద్ర జ్ఞాపకార్థంతో శుక్రవారం రూ.2లక్షలు ఆర్థిక విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, అంబేద్కర్ కాలనీవాసులు ఆయనను అభినందించారు.కాలనీ వాసులు ఆయనకు పూలమాలవేసి,శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న దాతలు అందరికీ అభినందనలు తెలిపారు.అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా వారి కుటుంబాలపై ఉండాలని కోరారు.గ్రామంలోని ప్రజలు కాలనీ వాసులు వారికి తోసిన సహాయం చేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత మండల అధ్యక్షుడు చిప్పలమడుగు ఆంజనేయులు,నరావుల చంద్ర,శ్రీనివాసులు,నరసింహులు, బాలు, ఆంజనేయులు,తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# కృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు వ్యాసరచన పోటీలు....





బద్వేల్,నియోజకవర్గ రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం లో కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో వ్యాచారచన పోటీలు నిర్వహించడం జరిగింది..10 సంవత్సరాల తర్వాత నీ జీవితం ఎలా ఉండాలి అని అనుకుంటున్నావు అనే దానిపై డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది ఇందులో ప్రధమ బహుమతి. ఎస్ నజీమునిస. విద్యార్థినికి రావటం జరిగింది. కళాశాల యజమాన్యం. చైర్మన్ డాక్టర్ దేశాయ్ మర్కా రెడ్డి. కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి గారి చేతులమీదుగా. బహుమతి ప్రధానం చేసి అభినందించడం జరిగింది.

# 12వ పిఆర్సి కమిటీ నియమించాలి.

## పెండింగ్ బకాయిలు చెల్లించాలి: యుటిఎఫ్ డిమాండ్.

నంద్యాల రిపోర్టర్/ మోహన్(శుభోదయం న్యూస్): ప్రపంచ బ్యాంకుతో చేసుకొన్న ఒప్పందం సాల్ట్ పథకం వల్ల పాఠశాల ప్రభుత్వ విద్యారంగం బలహీన పడుతుందని, తక్షణం ప్రభుత్వం సాల్టు పథకాన్ని రద్దు చేయాలని ,ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ డిమాండ్ చేశారు.సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు జరుగుతున్న యూటీఎఫ్ రణభేరి కార్యక్రమం నంద్యాల జిల్లాలో ఐదవ రోజు ఆళ్లగడ్డ మండలంలో ప్రవేశించి నంద్యా ల చేరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఎదురుగా జరిగిన బహిరంగ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షుడు కె ఎస్ ఎస్ ప్రసాద్ గారు,సహాధ్యక్షు డు సురేష్ కుమార్ రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మి రాజా, జయ చంద్రా రెడ్డి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగ సంస్కరణలు అమలు చేస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యార్థిని తయారు చేయటం లక్ష్యంగా ప్రపంచ బ్యాంకు నుంచి 1860 కోట్ల రూపాయ లు అప్పు తెచ్చుకుందని, ఈ అప్పు ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరచడమే ప్రధాన లక్ష్యంగా ఉందని వారు విమర్శించారు.దీన్ని రద్దు చేయాల్సిన నూతన ప్రభుత్వం యధాతథంగా కొన సాగిస్తూ ప్రభుత్వ పాఠశాలల ను మరింత బలహీన పరుస్తు న్నదని వారు విమర్శించారు.సాల్టు పథకం వలన ఈరోజు పాఠశాల పని దినాల్లోనే ట్రై నింగ్ ఇస్తున్నారని రకరకాల బో ధనేతర కార్యక్రమాలను రూపొందిస్తున్నారని వారు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం బోధ నేతర కార్యక్రమాలు అన్నిటి నుంచి ఉపాధ్యాయులకు విముక్తి కలిగించాలని,స్వేచ్ఛా యుత వాతావరణంలో భోద నకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.2023 జూలై నుండి ఇవ్వా ల్సిన 12వ %ూ=జ%కి చైర్మన్ ఇంతవరకు నియమించలేదని, నాలుగు %ణూ% లు బకాయిలు ఉన్నాయని,%జూూ% రద్దు చేయాలని కోరారు.వీటన్ని టిమీద ఒక్కరోజు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యో గ సంఘాలతో చర్చించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం 12వ %ూ=ఛ% కమిటీ చైర్మన్ నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా యుటియఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు %ూ.ఎ%.




ప్రసాద్,జె.సుధాకర్,జిల్లా ఆఫీ స్ బేరర్ లు రామ్మోహన్, సోమయ్య, మల్లికార్జునప్ప, వీరేష్ ,గోపాల్, రామ కృష్ణుడు,ఖాసిం, ఏ.కె.సుజాత, నాగ స్వామి నాయక్,షమీం బాను,నాగ చెన్నమ్మ,నరసిం హారెడ్డి, అరవింద్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ దస్తగిరి, సభ్యులు రమణ,జాన్సన్, మండల నాయకులు మహ మ్మద్ హుస్సేన్,రామదాసుబాల స్వామి, ప్రేమకాంత్ శిఖామణి,రామ కృష్ణ, సుబ్రహ్మ ణ్యం,జాకీ ర్,శేఖర్, శివశంకర్, చంద్రశేఖర్,ఉపా ధ్యాయులు వెంకటేశు డు,భాస్కర్ తదితరులు పా ల్గొన్నారు.



## ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహించే సిబ్బంది సంక్షేమ కార్యక్రమము

**ఏలూరు ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ సమీక్ష..**

ఏలూరు జిల్లా/ ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్): పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా, ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న శాఖాపరమైన సమస్యల పరిష్కారం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం. ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లు, విభాగాలు, ఏ.ఆర్.సిబ్బంది, మరియు హోంగార్డు లలో విధులు నిర్వర్తిస్తున్న 30 మంది పోలీస్ సిబ్బంది హాజరయ్యారు సిబ్బంది వారి యొక్క సమస్యలను ఎస్పీ కి తెలియజేశారు.

జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు. సదరు సమస్యలపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులకు ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం సిబ్బంది మరియు హాజరైన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భముగా పోలీసుల సంక్షేమానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎస్పీ పోలీస్ సిబ్బందికి తెలియ చేసినారు.ం

## బోగోలులో స్వస్త నారి శషక్తిపరివార్ అభియాన్..

బిట్రగుంట(శుభోదయం న్యూస్): బోగోలుమేజర్ పంచాయితీచెంచులక్ష్మి పురంలోనిసచివాలయం3 పరిధిలో శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంరక్షణశాఖ ఆధ్వర్యంలో స్వస్త నారిశషక్తిపరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు వైద్యశిబిరం నిర్వహించి నోటిక్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, గుండెసంబంధితవ్యాదులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంతోపాటు, 5 సంవత్సరాలలోపుపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారవినియోగంపై అవగాహన కలిగించారు. పై కార్యక్రమంలో బోగోలు మండలటిడిపి అధ్యక్షుడు మాలెపాటినాగేశ్వరరావు, పి. ఎ. సి. ఎస్ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు మాధవరావు,సుధ, కోవూరుపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, ఐ. సి. డి. ఎస్ సూపర్వైజర్ హైమావతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నజీమున్నీసా, వైద్యసిబ్బంది అంగన్వాడి, ఆశా, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు





## ఘనంగా తాపీ ధర్మారావు జయంతి

ఏలూరు జిల్లా/ ప్రతినిధి ప్రసాద్(శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి, తెలుగు శాఖ ఆధ్వర్యంలో తాపీ ధర్మారావు జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.పి శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మనమందరం ఒక గొప్ప సాహితీవేత్త, సమాజ శ్రేయోభిలాషి, సంస్కర్త అయిన తాపీ ధర్మారావు తెలుగు సాహిత్యంలో మహత్తరమైన వ్యక్తిత్వం. ఆయన కేవలం రచయితగానే కాకుండా, సమాజవాద దృక్పథం కలిగిన ఆలోచకుడు అని వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్. జే .కే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ సాహిత్యం ద్వారా సమాజాన్ని మేల్కొలిపి, అజ్ఞానాన్ని తొలగించి, సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం అనే విలువలను ప్రజల్లో నాటారు అని కొని ఆడారు. తెలుగు శాఖధిపతి డా. జి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయన రచనలు వాస్తవికత, సామాజిక చైతన్యం, విప్లవాత్మక ఆలోచనలు నింపుకున్నాయి. ప్రత్యేకంగా "మలపల్లి" అనే ఆయన నవల తెలుగు సాహిత్య చరిత్రలో విప్లవాత్మక స్థానాన్ని సంపాదించింది. ఈ గ్రంథం ద్వారా ఆయన సమాజంలోని వర్గ భేదాలు, దురాచారాలు, దౌర్భాగ్యాలును చక్కగా చిత్రీకరించారని వివరించారు. తెలుగు అధ్యాపకురాలు డా. బి సరస్వతి మాట్లాడుతూ తాపీ ధర్మారావు నమ్మినది %-% సాహిత్యం కేవలం వినోదం కోసం కాదు, సమాజ మార్పుకు సాధనం కావాలి అని. అందుకే ఆయన రచనలు సామాజిక సంస్కరణలకు మార్గదర్శకంగా నిలిచాయనీ వివరించారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవాలీ - పోతునురు సొసైటీ అధ్యక్షుడు గాంధీ ..

ఏలూరు జిల్లా/ ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ప్రతి ఒక్క రైతు సమాచారం హక్కు చట్టం ద్వారా వివరాలు తెలుసుకోవాలని చింతలపూడి మండలం పోతునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎస్.ఎస్ .ఎన్ గాంధీ తెలిపారు.శుక్రవారం సమాచార హక్కు చట్టం అమలు పరచిన దినోత్సవం సందర్భంగా పోతునూరు సొసైటీ లో



సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం ద్వారా సొసైటీ లో రైతులు ఎంత రుణం పొందారో,ఎంత చెల్లించాలి అన్న వివరాలు,ప్రభుత్వం రైతుల కోసం అందించే పథకాల గురించి తెలుసుకోవచ్చు అని గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాగం రఘు , కె.వెంకటేశ్వరరావు,ఎంపిటిసి యం .కపూర్,పి.ఈశ్వరుడు,సిహెచ్ విష్ణు,అర్.సత్యనారాయణ,జి.వెంకటేశ్వరరావు,వెంకన్న,సత్యాలు,రమేష్,యం.శంకరం,మురళీ,తది తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హాయ్ గ్రివ విద్యాసంస్థల యాజమాన్యం ఫర్నిచర్ బహుకరణ

ఏలూరు జిల్లా/ ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి: కళాశాలకు హయగ్రీవ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ యాజమాన్యం వారు 20 ఫైబర్ చైర్ లను బహుకరణగా అందించడం జరిగినది ఇందు నిమిత్తం కళాశాల ప్రిన్సిపల్ డా. పి. శ్రీనివాసరావు హయగ్రీవ కళాశాల యాజమాన్యం వారిని అభినందించడం జరిగినది ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్. జె. కె. నరేంద్ర కుమార్ సీనియర్ అధ్యాపకులు వి.మదన్మోహన్ రావు హయగ్రీవ అధ్యాపకులు వాలియా పాల్గొనడం జరిగినది.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవ మహోత్సవాలు

### ఆహ్వానం అందుకున్న నల్లేరు విశ్వనాథరెడ్డి....

బద్వేల్, నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ మహోత్సవాల సందర్భంగా ఆలయ అధ్యక్షులు శ్రీ చాటకొండు వెంకట సుబ్రమణ్యం , ఆలయ కమిటీ సభ్యులతో కలిసి బద్వేల్ నియోజకవర్గ %హా=జూ%



అదనపు సమన్వయకర్త శ్రీ నల్లేరు విశ్వనాథ రెడ్డి గారిని ఆహ్వానించారు. స్వామివారి కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలందరిపై కురవాలని విశ్వనాథ రెడ్డి గారు ఆకాంక్షించారు.

## విద్యుత్ ఉద్యోగుల, కార్మికులను పట్ల నిర్లక్ష్యం తగదు: ఏపీ జేఏసీ



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): విద్యుత్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి విధానాన్ని వీడి తమ న్యాయమైన డిమాండ్లకు పరిష్కారం చూపాలని ఏపీ జేఏసీ ఉమ్మడి కర్నూలు జిల్లా కన్వీనర్ ఎం. ఎల్ లక్ష్మీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన నిరసన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. జేఏసీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరెడ్డి, నంద్యాల జిల్లా చైర్మన్ వినుకొండ కృపావరం, మహేశ్వర్ రెడ్డి రామయ్య ఆధ్వర్యంలో మొదటిరోజు రిలే నిరాహార దీక్షలో ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలో విద్యుత్ శాఖ ఉద్యోగులు సొంతంగా ముందుకు వచ్చి తామర దీక్ష చేస్తామంటూ సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. విద్యుత్ శాఖ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం విడాలని సూచించారు. మరో రెండు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 22వ తేదీ సోమవారం శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తామని చెప్పారు.

## బయోఎరువుల పేరుతో వ్యాపారుల చేతివాటం.

### - మోసపోతున్న రైతులు....

ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): రసాయన ఎరువులు, పురుగుల మందులతో హాని జరుగుతోందన్న భావనతో రైతులు బయో ఉత్పత్తుల వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే దీనిని అదునుగా చేసుకుంటున్న కొందరు వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నారు.సేంద్రియ, జీవ ఎరువుల పేరిట



నాసిరకం ఉత్పత్తులను అధిక ధరలకు రైతులకు విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు 200 రూపాయలకు అమ్మాల్సిన ఉత్పత్తులు 800 రూపాయలకుపైగా అమ్మకానికి వస్తున్నాయట. అనుమతులు లేకపోయినా కొన్ని బయో కంపెనీలు గ్రామాల్లో తిరిగి బుకింగ్‌లు చేసి రైతుల ఆధార్ కార్డులు సేకరిస్తున్నట్లు సమాచారం.వ్యవసాయశాఖ అధికారులు కూడా నిబంధనల పరిమితుల కారణంగా పెద్దగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. శాంపిళ్లు టెస్టులకు పంపడం మినహా కల్తీ ఉత్పత్తుల విక్రయాలను అడ్డుకోవడం కష్టమవుతోంది. దీంతో వ్యాపారులు ఇష్టారీతిన ధరలు నిర్ణయించి రైతులపై భారం మోపుతున్నారు.నిపుణుల అభిప్రాయం ప్రకారం %-% బయో ఉత్పత్తులు పంటలకు, భూసారానికి మంచివే అయినప్పటికీ, రైతులు కొనుగోలు చేసే ముందు లైసెన్స్ ఉన్న కంపెనీల ఉత్పత్తులే తీసుకోవాలని, నాసిరకం ఉత్పత్తులు మోసం చేస్తాయని హెచ్చరిస్తున్నారు.

## ఓటిపి విధానంతో జటిలమవుతున్న దస్తావేజుల తయారీ...



యర్రగొండపాలెం, నియోజకవర్గ ఇంచార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): దస్తావేజు లేఖరుల రెండు రోజులు పాటు పెన్ డౌన్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం దస్తావేజు లేఖరులు మరియు స్టాంపు వెండర్లు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.. మొదట అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ జోష్నాబాయికి వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన 2.0 సాఫ్ట్వేర్ విధానాల ద్వారా అటు ప్రజలు ఇటు దస్తావేజులేఖరులు చాలా విలువైన సమయాన్ని వృధా చేసుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆధార్ ఓటీపీ విధానంతో దస్తావేజుల తయారీ జటిలమవుతుందని వాపోయారు. ఈనెల 19,20 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజుల రిజిస్ట్రేషన్ కు సంబంధించి ఎలాంటి సేవలు అందుబాటులో ఉండవని వారు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కళ్యాణ్ చక్రవర్తి, బొర్రా రెడ్డి, ఆంజనేయులు, యోహాను, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

